తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

నిజం.. నిర్భయంగా


హైదరాబాద్ | బుధవారం 25-02-2026 పేజీలు 8 | /aksharagalam.com | సంపుటి : 14 సంచిక : 8 వెల : 3/-


## అభినయం..అనన్యం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక సౌజన్యంతో అనన్యభినయం పేరిట యువ కూచిపూడి కళాకారిణి అనన్య సూరపనేని సోలో కూచిపూడి నృత్య రూపక ప్రదర్శన అలరించింది.

# "వ్యాస" అక్రమ కట్టడాలకు 'అనుమతి' రక్షణ కవచం..?






బోరంపేట వ్యాస స్కూల్




- అప్పటికే ఉన్న నిర్మాణాల ప్రాంతంలో తాజాగా అనుమతులు
- ఓపెన్ స్పేస్ ఫోటోలను జత చేసిన తర్వాతనే అనుమతులకు దారి
- మరి ఏ విధంగా వ్యాస భవనానికి సెప్టెంబర్ 2025లో అనుమతులు ఎలా వచ్చాయి..?
- 2022లోని పాఠశాల నిర్వహణకు అనుమతులు ఇచ్చిన విద్యాశాఖ
- అప్పటి అనుమతి పత్రాల ఆధారంతోనే ఫైర్ ఎన్వోసీ
- బిల్డింగ్ స్ట్రక్చర్ పర్ఫెక్ట్ అంటూ ఆర్ అండ్ బి సర్టిఫికెట్ 2024లో..
- మరి ఇప్పుడు కొత్త బిల్డింగ్ కు అనుమతులు ఏ విధంగా..?
- ఉన్న నిర్మాణాలను కూల్చివేసి కడతారా..?
- అలా అయినా... అనుమతులకు ముందు ఓపెన్ ప్లాట్ ఫోటోలు ఉండాలిగా..
- వివాదాస్పదంగా బోరంపేట వ్యాస స్కూల్ అనుమతులు వ్యవహారం



**అక్షరగళం, దుండిగల్:**

నియమ నిబంధనలు కేవలం సామాన్యుడిని భయపెట్టడానికేనా? కార్పొరేట్ శక్తులు ముందు ఆ నియమాలు వర్తించవా..? అనే ప్రశ్నలు ఇప్పుడు ఓ కార్పొరేట్ స్కూల్ నిర్మాణం కోసం జారీ చేసిన అనుమతులు అంశంపై తలెత్తుతున్నాయి. అక్రమంగా కట్టడాలు పూర్తి చేసిన తర్వాత, అధికారులు వెనుకముందు చూడకుండా పచ్చజెండా ఊపేశారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్‌లో వెలిసిన వ్యాస స్కూల్ వ్యవహారం చూస్తుంటే ఇదే నిజమనిపిస్తోంది. అనుమతి రాకముందే కట్టడాలు, నిబంధనలకు విరుద్ధమైన జోన్ లో ఉన్నా ప్రాంతంలో తిరిగి అదే ప్రాంతంలో అనుమతులు జారీ చేయడం అంశంలో అధికారులు 'మౌనం' వెనుక ఉన్న మతలబు ఏమిటి? అనే ప్రశ్న ఉద్భవిస్తుంది.

**నిర్మాణం ఉన్న చోట.. 'నిర్మాణానికి' అనుమతి ఎలా?**

బౌరంపేట్ సర్వే నంబర్లు 524/Part, 525/Part మరియు 567 లలో గ్రౌండ్ ం 1 అంతస్తుల నిర్మాణానికి దుండిగల్ మున్సిపాలిటీ, హెచ్ఎండిఏ (బిల్డింగ్ పర్మిట్ ఆర్డర్ నెంబర్: 0620/HMDA/SWBP/2025, తేదీ: 18/09/2025) అనుమతి ఇచ్చారు. అయితే ఏంటి అంటారా..? కానీ అసలు ట్విస్ట్ ఇక్కడే ఉంది.సాధారణంగా ఏదైనా నిర్మాణానికి అనుమతి ఇచ్చే ముందు అధికారులు క్షేత్రస్థాయిలో ఖాళీ

మిగతా 2లో



# మా అరచాకాలను ఇక సహించేది లేదు

- మా నేతలను జైలులో పెడితే భయపడబోం
- నీకూ అదే గతి పట్టక తప్పదు రేవంత్
- బాల్క సుమన్‌ను జైలులో పరామర్శించిన కెటిఆర్

> ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపుల కు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకు పోలే దని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు.

**ఆదిలాబాద్:** రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు

మిగతా 2లో



# రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

- సాగునీరు అందించిన పాపాన పోలేదు
- నత్తనడకన వరంగల్ సూపర స్పెషాలిటీ నిర్మాణం
- అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం
- వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్ రావు

> కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు.

**వరంగల్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ

మిగతా 2లో

# జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

- ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



> జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

2



- బస్ టిక్కెట్ పొందే సౌకర్యం
- ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

# 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

**హైదరాబాద్:** టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్' యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది. మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో

మిగతా 2లో

# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ



- డిజిపి ఎదుట లొంగిన ప్రధాన నేతలు
- లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న
- 40 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు పలికిన మావోలు
- వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డిజిపి
- కేవలం ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి

2





# "వ్యాస" అక్రమ కట్టడాలకు 'అనుమతి' రక్షణ కవచం..?










TG-bPASS
OFFICE OF THE HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
LAND USE INFORMATION

Application No: [redacted]DA/DNDL/0447/2026 Date: 20-02-2026

To,
[redacted]
Medchal-Malkajgiri
500043

Sir / Madam,

Sub:- HMDA- Issue of the Land Use Information, Survey No: 524,525,567, Village: Bowrampet, Mandal: Dundigal/Gandimaisamma, District: Medchal-Malkajgiri
Ref:-Your application No.[redacted]A/DNDL/0447/2026, dated: 16-02-2026.

With reference to your application cited, the details of Land Use Information as per statutory provisions of Metropolitan Development Plan-2031 for Hyderabad Metropolitan Region notified by the Govt. Vide ["Erstwhile Hyderabad Urban Development Authority (HUDA) - G.O.Ms.No.288, MA dt:03.04.2008"] is furnished hereunder:

| Survey No | Land Use |
|---|---|
| 524 | : Conservation Use Zone. |
| 525 | : Conservation Use Zone. |
| 567 | : Conservation Use Zone. |

Your's faithfully
Name : Smt. R. Balamani
Designation: ADM
Date : 20-02-2026
Time: 13:10:31

NOTE:
1. This letter is solely for information purpose only.
2. The Land Use Information is based on the Cadastral/survey number data shown in notified master plans.
3. This information does not bar any public agency or department including the HMDA from acquisition of Lands for Public purpose or from converting the Land Use at any time as per the Law.
4. This information shall not be used as the proof of any title to the Land.
5. This information shall not be used as the sole reason for obtaining exemption from the provisions of U.L.C.Act 1976.
6. This information does not bar to provide any development permission under the APUA (Dev) Act 1975 /HMDA Act 2008
7. Land use information does not guarantee that any Lay-Out or Building permission will be granted by competent authority. Any Building/Lay-Out permission will have to examined and granted by competent authority based on Building/Lay-Out/Land use Rules and conditions.
8. The Water bodies shall also be read as per revenue records.

NOTE: This is computer generated letter, doesn't require any manual signatures

స్థలాన్ని (Open Plot) పరిశీలించి, ఫోటోలు తీసుకోవాలి. కానీ వ్యాస స్కూల్ విషయంలో, పర్మిషన్ ఆర్డర్ రాకముందే అక్కడ భారీ కట్టడాలు సిద్ధమైపోయాయి. అనుమతి లేని కట్టడాలను కూల్చాల్సింది పోయి, అధికారులు ఆ ప్రాంతంలోనే కొత్త కట్టడాలకు అనుమతులు ఇవ్వడం గమనార్హం.

**శాటిలైట్ చిత్రాలు ఆధారంగా..చెప్తున్న నగ్న సత్యం!**

వ్యాస స్కూల్ యాజమాన్యం చేసిన అక్రమాలకు శాటిలైట్ చిత్రాలే తిరుగులేని సాక్ష్యాలు అని చెప్తున్నారు. ఫిబ్రవరి 27, 2025 నాటి కి చిత్రాల ప్రకారం అక్కడ అప్పటికే భారీ షెడ్లు మరియు కొన్ని శాశ్వత నిర్మాణాలు కనిపిస్తున్నాయి. ఏప్రిల్ 7, 2025 నాటికి చిత్రాల్లో నిర్మాణం మరింత విస్తరించినట్లు స్పష్టమవుతోంది. కానీ సెప్టెంబర్ 18, 2025 నాడు అధికారులు 'నిర్మాణం ప్రారంభించుకోవచ్చు' అని అనుమతి ఇచ్చారు. నవంబర్ 9, 2025 నాటి తాజా చిత్రాల్లో భవనం పూర్తిస్థాయిలో వినియోగంలో ఉన్నట్లు కనిపిస్తోంది. దీనిని బట్టి చూస్తే, అధికారులు అనుమతి ఇచ్చే సమయానికే అక్కడ భవనం ఉంది. మరి దరఖాస్తుతో పాటు ఖాళీ ప్లాట్ ఫోటోలు జత చేశారా? లేక అధికారులు ఆ భవనాలను చూస్తూ కూడా చూడనట్లు



నటించారా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

**'కన్జర్వేషన్ జోన్' నిబంధనలు గాలికి?**

ప్రభుత్వ రికార్డులే పరస్పర విరుద్ధంగా ఉండటం ఇక్కడ మరో విడ్డూరం. 20/02/2026న ఎవీణూ జారీ చేసిన 'ల్యాండ్ యూజ్ ఇన్ఫర్మేషన్' ప్రకారం సర్వే నంబర్లు 524, 525, 567 లు ఇప్పటికీ కన్జర్వేషన్ జోన్ (పరిరక్షణ మండలం) లోనే ఉన్నాయి. మాస్టర్ ప్లాన్-2031 ప్రకారం ఈ జోన్ లో ఎటువంటి పక్కా కాంక్రీట్ కట్టడాలకు తావు లేదు. కానీ, అదే స్థలంలో RCC భవనానికి అనుమతి ఇచ్చారంటే అధికారులు మాస్టర్ ప్లాన్ కు ఏ స్థాయిలో తూట్లు పొడిచారో అర్థం చేసుకోవచ్చు.

**OC లేదు.. కానీ స్కూల్ నడుస్తోంది!**

ఏదైనా భవనం నిబంధనల ప్రకారం పూర్తయితేనే మున్సిపల్ అధికారులు Occupancy Certificate (OC) జారీ చేస్తారు. కానీ వ్యాస స్కూల్ కు ఇప్పటికీ OC జారీ కాలేదని RTI సమాధానం (తేదీ: 18-09-2025) ద్వారా స్పష్టమైంది. కానీ అప్పటికే అక్కడ వ్యాస స్కూల్ నిర్వహణ జరుగుతుంది. ాజ లేని భవనానికి ఫైర్ సేఫ్టీ, శానిటరీ, విద్యాశాఖ గుర్తింపు ఎలా ఇచ్చారో అధికారులకే తెలియాలి. ముఖ్యంగా ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేకుండా విద్యార్థులను భవనంలోకి అనుమతించడం వారి ప్రాణాలతో చెలగాటం ఆడటమే.

**అక్రమాల పునాదిపై విద్యా వ్యాపారం!**

విద్యాశాఖ ఇచ్చిన గుర్తింపు పత్రం (తేదీ: 07.07.2022) ప్రకారం, అప్పటికే అక్కడ ౖా నుండి VII తరగతులకు అనుమతి ఇచ్చారు. అంటే బిల్డింగ్ పర్మిషన్ (2025) రావడానికి మూడేళ్ల ముందే అక్కడ స్కూల్ నడుస్తోంది. మున్సిపల్ అనుమతి లేని భవనానికి విద్యాశాఖ అధికారులు ఏ ప్రాతిపదికన గుర్తింపు ఇచ్చారు?, నిర్మాణ అనుమతి రాకముందే భవనాలు ఉన్న స్థలానికి 'కొత్త నిర్మాణ పర్మిషన్' ఎలా ఇచ్చారు?, కన్జర్వేషన్ జోన్‌లో కాంక్రీట్ భవనాలకు అనుమతి లేదని రికార్డులు చెప్తుంటే, అధికారులు ఏ చట్టం ప్రకారం పచ్చజెండా ఊపారు?, OC లేకుండానే ఫైర్ సేఫ్టీ మరియు శానిటరీ సర్టిఫికెట్లు ఎలా జారీ అయ్యాయి?, ఆర్ అండ్ బీ శాఖ ఏ విధంగా ఎన్వోసీ సర్టిఫికెట్ ఇచ్చింది..?, దరఖాస్తులో ఖాళీ ప్లాట్ ఫోటోలు ఉన్నాయా? ఒకవేళ ఉంటే, అప్పటికే భవనం ఉన్న చోట ఖాళీ ఫోటోలు ఎలా వచ్చాయి? అనే ప్రశ్నలు ప్రస్తుతానికి ప్రశ్నలు గానే ఉండిపోయాయి. వ్యాస స్కూల్ వ్యవహారం కేవలం ఒక అక్రమ కట్టడం సమస్య కాదు.. ఇది పర్యావరణాన్ని నాశనం చేస్తూ, మాస్టర్ ప్లాన్ ని బుట్టదాఖలు చేస్తున్న వ్యవస్థీకృత అక్రమం. అధికారులు ఇప్పటికైనా స్పందించి, శాటిలైట్ ఆధారాల ప్రకారం దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోకపోతే, మాస్టర్ ప్లాన్ అనేది కేవలం సామాన్యులకే తప్ప కార్పొరేట్ సంస్థలకు కాదన్న విమర్శలు నిజమవుతాయి.

## మొదటి పేజీ తరువాయి

### మీ అరచాకాలను ఇక సహించేది లేదు

గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీల లోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారని కేటీఆర్ చెప్పారు. 'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు. నిజాయితీగా ఎన్నిక జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. అధికారుల ముసుగులో అధికార పార్టీకి వత్తాసు పలికే వారిని వదలం. క్యాతన్‌పల్లిలో మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై సైతం కేసు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నది. అధికార పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజు వస్తుంది. బాల్క సుమన్‌ను దగ్గరలో ఉన్న జైలులో పెట్టకుండా దూరంగా ఉన్న జైలులో పెట్టి.. దోమలు ఎక్కువగా ఉన్న గదిలో ఉంచి వేధిస్తున్నారు. వీటన్నింటిని గుర్తుపెట్టుకుంటాం' అని వార్నింగ్ ఇచ్చారు.

### రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు


చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గుండె శస్త్ర చికిత్సలు ఆగిపోయాయని తెలిపారు. ఎంజీఎంలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు పెట్టామని, ఇప్పుడు ఒక్కటి కూడా పనిచేయట్లేదని ఆయన విమర్శలు గుప్పించారు.

### 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది. అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది. టి-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

**హైదరాబాద్:** తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్-సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన ప్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట



ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకారణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984-89 మధ్య సిరోంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి..1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010-16 మధ్య ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆర్ఎస్‌యూ ద్వారా పార్టీలో చేరి 1999-2000లో ఏటూరునాగారం-మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహా రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్(సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్(తెలంగాణ స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు.

### జిహెచ్‌ఎంసిలోనూ పాగా వేస్తాం

**హైదరాబాద్:** పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గో÷-డలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మి అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప వరం

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు**

**మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు ముదిరాజ్**

కీసర,ఫిబ్రవరి 24,(అక్షర గళం) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఆరోగ్య భద్రత కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటుందని కీసర సర్కిల్ డివిజన్-4 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు అన్నారు.కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన ఆదిమూలం నాగరాజు కార్పొరేట్ ఆసుపత్రి వైద్య ఖర్చులలో భాగంగా సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 20వేల ఆర్థిక సహాయం చెక్కును కీసర సర్కిల్ డివిజన్-4 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు,మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు ముదిరాజ్ చేతుల మీదుగా బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలోని నిరుపేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ ఆసుపత్రి లల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు.



## సీఎంఆర్ఎఫ్ ను వినియోగించుకోవాలి సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ ఫిబ్రవరి 24 (అక్షర గళం):

పేదలు అనారోగ్య పరిస్థితుల్లో ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటే సీఎంఆర్ఎఫ్ ను వినియోగించుకోవాలని సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ కోరారు వెల్దండ మండల కేంద్రానికి చెందిన టి సర్వణ్ సింగ్ కు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 13వేల రూపాయలు ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరయ్యాయి చెక్కును సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ బాధితుడుకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక వరమని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ మండల అధ్యక్షులు బొక్కల శ్రీను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్ రమేష్ శివరాజ్ ఎరుకలి మహేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యలను పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్కు వినతి

అక్షర గళం, శేరిలింగంపల్లి :

అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ ఫేస్ 2 లో త్రాగు నీరు , డ్రైనేజీ లైన్స్ కు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించిన వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో మాట్లాడుతూ సమస్యలను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి , సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజు గౌడ్, అనిత, రోహిణి, కల్పన, అంజమ్మ, కళావతి, శేఖర్, శ్రీనివాస్, సంపత్, యోశోద, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు





## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మిక తనఖీ సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ ఫిబ్రవరి 24(అక్షర గళం):

వెల్దండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మంగళవారం సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్నానికి భోజనాన్ని పరిశీలించి విద్యార్థలనీలతో కలసి భోజనం చేశారు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు ప్రిన్సిపల్ స్రవంతి ని విద్యార్థుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వెల్దండ వార్డు నెంబర్ సభ్యులు ముదిగొండ రమేష్ కార్యదర్శి గిరి ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

## గ్రేటర్ -హైదరాబాద్

బుధవారం 25 , ఫిబ్రవరి 2026 పేజీలు 8


# “శిక్ష” గా సామాజిక సేవ...ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు






షాపూర్ నగర్ చౌరస్తాలో ఉల్లంఘన దారులతో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐ గడ్డం మల్లేష్ బృందం అవగాహన కార్యక్రమం

**రాంగ్ రూట్ లో వాహనాలు నడిపిన వారిపై కేసులు**

**న్యాయస్థానంలో హాజరు పరిచిన జీడిమెట్ల పోలీసులు**

**గంటసేపు సామాజిక సేవ చేయాల్సిందిగా శిక్ష విధించిన కోర్టు**

**షాపూర్ నగర్ చౌరస్తాలో అమలుపరిచిన జీడిమెట్ల పోలీసులు**

అక్షరగళం, జీడిమెట్ల:

ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ స్పష్టం చేశారు.జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం సహా పలు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన 15 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు వారికి జరిమానా విధించడంతో పాటు సామాజిక సేవ చేయాలని శిక్ష విధించింది. కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు గాజులరామారం చౌరస్తా వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఉషోదయ టవర్స్ ముందర నిర్వహించనున్న అవగాహన కార్యక్రమంలో శిక్ష పొందిన వారు ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను పాటించి, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని ఆయన ఈ మేరకు వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

## పసి పాపపై కుల రక్కసి... రెండు నెలల పసికందు బలి



**న్యాయం కోసం కీసర మండల రజక సంఘం , ఆదిజాంబవ అరుంధతి సేవ సమితి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ.**

కీసర, ఫిబ్రవరి 24,(అక్షర గళం) :

నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతర లో వంద రూపాయల టికెట్ కోసం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, కన్ని రెడ్డి,వీరందరూ దేవాలయం ప్రవేశం అనుమతించకపోవడంతో టికెట్ ఇవ్వండి డబ్బులు ఇస్తా అని అనడంతో వాగ్వాదానికి దిగిన అగ్రవర్ణాలు చాకలి కులస్థులుబి అయినటువంటి గణేష్ చంద్రకళ దంపతుల పై దాడి చేస్తూ వారి కుమార్తెను ఒక రెండు నెలల పసి పాప మౌనిక ని కాల్లతో తొక్కి చంపిన నిందితులను వెంటనే శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి. కుల దూహంకారాన్ని ఖండించిన పలువురు నాయకులు. దేశ స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా కూడా కుల రక్కసికి ఎన్నో ప్రాణాలు బలవుతన్నాయి. ఇక ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీలు ఒకే తాటిపై చేరి ఇలాంటి ఘటనలకి ధీటుగా చేస్తామని తెలుపుతూ కీసర అంబేద్కర్ ప్రధాన చౌరస్తా నుండి వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. పసి బిప్రాణానికి నివాళులు అర్పిస్తూ మౌనం పాటించడం జరిగింది. పాపకి న్యాయం జరగని యెడల నిరసన ఉధృతం చేసి కుల అహంకారులకు శిక్ష పడేవరకు ఈ పోరాటం ఆగదు అని రజక సంఘం, ఆది జాంబవ అరుంధతి సంఘం సభ్యులు మాదిగా జాగృతి సంఘం నాయకులు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామారం సుజాత లాయర్ బక్కని కుమార్,కీసర మండల రజక సంఘం అధ్యక్షులు జూపల్లి సాయిలు,కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె గణేష్,కీసర మండల మాదిగ జాగృతి సంఘం అధ్యక్షులు కొమ్ము రవి,కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ మాదిగ,జాగృతి సీనియర్ నాయకులు చొక్కా పురం శ్రీరాములు, చినింగని మల్లేష్,కాంగ్రెస్ పార్టీ కీసర గ్రామ అధ్యక్షులు జూపల్లి రవీందర్,కీసర మండల అంబేద్కర్ సంఘం మాజీ కోశాధికారి కానుకుంట శ్యామ్ కుమార్,రజక సంఘం కీసర గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి అశోక్, ఉపాధ్యక్షులు జూపల్లి రమేష్,జూపల్లి చంద్రయ్య,తంగళ్ళపల్లి శంకర్, తంగళ్ళపల్లి బాలరాజు, తంగళ్ళపల్లి వెంకటేష్, జూపల్లి మోహన్, పిడిశెట్టి శ్రీనివాస్, తంగళ్ళపల్లి రమేష్,తంగళ్ళపల్లి సతీష్,జూపల్లి బాలయ్య, జూపల్లి గణేష్, జూపల్లి శ్రీకాంత్,జూపల్లి వెంకటేష్, జూపల్లి మురళీమోహన్, తంగళ్ళపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



**పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**పాపిశెట్టి రాము**

ఆమనగల్లు, ఫిబ్రవరి 24 (అక్షర గళం):

అకాల వర్షంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము డిమాండ్ చేశారు. బుధవారం తెల్లవారు జామున కురిసిన వర్షాలకు మున్సిపల్ పరిధిలోని జంగారెడ్డి పల్లికి చెందిన ఎగిరిశెట్టి అల్లమ్మ నర్సింహా 4 ఎకరాల మొక్కజొన్న పొలం నెలకరిగింది. విషయం తెలుసుకున్న పాపిశెట్టి రాము స్థానిక కౌన్సిలర్ దుద్దు ఆంజనేయులు యాదవ్ తో కలిసి పంటను పరిశీలించారు. అకాల వర్షంతో నష్ట పోయిన రైతు పొలాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ద్వారా పరిహారం ప్రకటించాలని తెలిపారు. ఆయన వెంట శ్రీను నాయక్, భుజంగం, శ్రీశైలం, నర్సింహా, అంజయ్య, హరిబాబు, అంజి, అనిల్ తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ నేతలు వీర సింహాలు

**భోపాల్:** ఢిల్లీలోని భారత్ మండపంలో ఫిబ్రవరి 10న జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో చొక్కాలు విప్పి నిరసనలు తెలిపిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ కార్యకర్తల అరెస్టుల పర్వం కొనసాగుతోంది. దేశ ప్రతిష్టను దిగజార్చే చర్యలకు కాంగ్రెస్ పాల్పడిందంటూ ఈ ఘటనపై బీజేపీ విమర్శలు గుప్పిస్తుండగా, తాజాగా ఐవైసీ కార్యకర్తలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ

# మహిళపై వేధింపులు.., కేసు నమోదు

కుషాయిగూడ, ఫిబ్రవరి 24, (అక్షర గళం) :




కుషాయిగూడలోని అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-II అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు అనుమతితో ఒక మహిళ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుషాయిగూడకు చెందిన ఓ మహిళకు నీలం కళ్యాణ్ అనే వ్యక్తి నుంచి తీవ్ర బెదిరింపులు వస్తున్నట్లు ఆరోపిస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పటికే అతనిపై ఒక కేసు నమోదు కాగా, ఆ కేసు ప్రస్తుతం కోర్టులో పెండింగ్‌లో ఉంది. అయితే కేసు కొనసాగుతున్న సమయంలోనే మరోసారి కేసు ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేస్తూ బెదిరింపు సందేశం పంపినట్లు ఆమె ఆరోపించారు. దీంతో న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఈ నెల 11న అనుమతి మంజూరు చేయగా, కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో క్రైం నం. 113/2026గా కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 351 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి తెలిపారు. ఇక పోతే నీలం మంజుల అనే మహిళ భర్త చనిపోవడంతో ఆమె కుమారుడు నీలం కళ్యాణ్ తో కుషాయిగూడలో నివాసం ఉంటుంది. చిన్నతనంలో తండ్రి చనిపోవడంతో నీలం కళ్యాణ్ జల్సాలకు అలవాటు పడి పలువురిని మోసం చేశాడు. ఇందులో భాగంగా గతంలో అవసరాల నిమిత్తం నీలం మంజుల, నీలం కళ్యాణ్‌లు సదరు మహిళ వద్ద రూ. 4 లక్షలు అప్పుగా తీసుకొని మోసం చేశారని సమాచారం. డబ్బులు తిరిగి చెల్లించాలని ఆమె కోరగా, ఆమెపై తప్పుడు కేసు బనాయించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పసికందును హత్య చేసిన కుల ఉన్మాదులను కఠినంగా శిక్షించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు

కల్వకుర్తి ఫిబ్రవరి 24 (అక్షర గళం)



నాగర్ కర్నూలు మండలంలోని కొమ్మెర గ్రామంలో దేవుని దర్శనానికి వెళ్లిన గణేష్ మౌనిక కుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించి టెంకాయల రూములో రెండు మూడు గంటల పాటు గణేష్ పై దాడి చేసి కొడుతుంటే పాపముఖము చూసి విడిచి పెట్టాలని ప్రాధేయపడిన గణేష్ భార్యను కులం పేరుతో దూషించి మరియు వారి రెండు నెలల పసిపాప మరణానికి కారణమైనటువంటి కుమ్మెర గ్రామ అగ్రకుల పెత్తందారులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి వారిపై మర్డర్ కేసు పెట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం పార్టీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో నిరసన ధర్నాలకు పిలుపు ఇవ్వడంతో కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టడం జరిగినది కుమ్మెర గ్రామంలో జరిగిన సంఘటనకు బాధ్యులైన కఠినంగా శిక్షించి మౌనిక గణేష్ బాధ్యత కుటుంబాలకి న్యాయం చేయాలని సిపిఎం చేపట్టిన నిరసన ధర్నా కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కుల దురహంకార దాడులకు పాల్పడితే రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ఘటనపై స్థానిక ఎమ్మెల్యే గాని ప్రభుత్వ అధికారులైనటువంటి కలెక్టర్ ఎస్పీ కానీ బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి ఆదుకునే చర్యలు చేపట్టలేదని అంతేకాకుండా దాడికి పాల్పడిన వారిని వదిలేసి బాధితులపై కేసు నమోదు చేసిన ఎస్ఐ, సీఐ, డీఎస్పీ లను సస్పెండ్ చేయాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల సిపిఎం జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య నాయకులు చంద్రయ్య. పరుశురాములు అంబేద్కర్ జాతర కమిటీ నాయకులు జెఏసి చైర్మన్ కానుగుల జంగయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లి జగన్ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రఘుపతి నాయక్ డివైఎఫ్ఐ నాయకులు శేఖర్ మరియు షాడో జగన్ కెవిపిఎస్ ఊరుకొండ మండల అధ్యక్షులు రవి, కెవిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ ఉపేందర్ యాదవ్, పులిజాల నవీన్ కృపయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షలకు సిద్ధం

ఆమనగల్లు, ఫిబ్రవరి 24 (అక్షర గళం):

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఆమనగల్లు పట్టణంలో గతంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకే కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ పబ్లిక్ పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఆర్. సుధా రాణి తెలిపారు. ఈ కేంద్రంలో మొత్తం 438 మంది విద్యార్థులు పరీక్షలు రాయ నున్నారు. అందులో మొదటి సంవత్సరం 199 మంది ఉన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నారు. స్ట్రాంగ్ రూమ్, భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసి, సిబ్బందికి విధులపై సూచనలు ఇచ్చినట్లు వెల్లడించారు.

# ధైర్యంగా ఇంటర్ పరీక్షలు రాయండి

## ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్

ఆమనగల్లు, ఫిబ్రవరి 24 (అక్షర గళం):



బుధవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలని కరీంనగర్లో ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు భయాందోళనలు వీడి, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు కల్పించాలని, ఇబ్బందులు లేకుండా కేంద్రాల వద్ద ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## నేడు గుండూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు సన్మానం

కల్వకుర్తి ఫిబ్రవరి 24 (అక్షర గళం):

కల్వకుర్తి నూతన మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కు బుధవారం గుండూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబి శంకర్ మంగళవారం మీడియాకు తెలిపారు సన్మాన కార్యక్రమానికి గుండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొనాలని పేర్కొన్నారు.



## పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

ఆమనగల్లు, ఫిబ్రవరి 24 (అక్షర గళం):

గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు యువజన కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ తెలిపారు. మంగళవారం కడ్తాల్ మండల పరిధిలోని మక్తమాదారం గ్రామంలో ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ వారి సహకారంతో చైర్ పర్సన్ యాట గీత నర్సింహా అధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కంటి, షుగర్, బీపీ, జలుబు తదితర సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షాబుద్దీన్ మాట్లాడుతూ.. ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తారని, వారికి అవగాహన కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఆర్కోటం బాలరాజ్, వార్డు సభ్యులు శ్రీకాంత్, యాదగిరి, యాదయ్య, చేన్నయ్య, రమేష్, పచ్చిపాల బాలరాజ్, యాదగిరి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం బాధ్యత వహించాలి





## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

### ఆమనగల్లులో ఆర్ కృష్ణయ్య కు ఘన స్వాగతం పలికిన ఆచారి

ఆమనగల్లు, ఫిబ్రవరి 24 (అక్షర గళం):

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో కులోన్మాదుల దాడిలో మరణించిన పసిపాప ఘటనపై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కుమ్మెర ఘటనపై ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామానికి వెళ్తున్న తరుణంలో ఆమనగల్లు పట్టణ కేంద్రంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దైవదర్శనానికి వచ్చిన రజక కుటుంబంపై దాడి చేయడం హేయమైన చర్య అని, నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈనెల 27న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్య క్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు మొక్తల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, నాయకులు చెక్కల లక్ష్మణ్, శ్రీకాంత్ సింగ్, కాసుల వెంకటేష్, రాంపాల్ నాయక్, చెన్నకేశవులు, రవి రాథోడ్, మహేందర్, పద్మ ప్రశాంత్, విష్ణు చారి, వెంకటేష్, వడ్డే రాజు, ఆనంద్, భరత్, సాయికుమార్, దుర్గాప్రసాద్, చెక్కల సాయి, బిట్టు రాములు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కు ఘన స్వాగతం**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామానికీ వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కు ఆమనగల్లు పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డ మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ఘటన సమాజం తలదించుకునేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కుటుంబానికి అండగా నిలవాలని, బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.



## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన చైర్మెన్ పత్యనాయక్

ఆమనగల్లు, ఫిబ్రవరి 24 (అక్షర గళం):

ఆమనగల్లు మున్సిపాలిటీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మెన్ పత్యనాయక్ ఆకస్మికంగా సందర్శించి, పరీక్షా గదులను పరిశీలించారు. పరీక్షలు ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు తాగునీరు వంటి కనీస వసతుల్లో ఇబ్బంది కలగకూడదని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని అన్నారు. విద్యార్థులు పరీక్షల్లో ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఆయన వెంట సీఐ జానకి రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, ప్రిన్సిపల్ మాధవ రెడ్డి, కౌన్సిలర్ మొక్తల వెంకటయ్య, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, పూసల సత్యం, అబ్దుల్ అలీమ్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, నాజర్, కుమార్ గౌడ్, శివ తదితరులు ఉన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాక

కల్వకుర్తి ఫిబ్రవరి 24 (అక్షర గళం ):



నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దాడిలో మరణించిన రెండు నెలల పసిపాప తల్లిదండ్రులు గణేష్ మౌనిక కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించ డానికి నాగర్ కర్నూల్ జిల్లా కు రానున్నారని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని పట్టణంతోపాటు అన్ని మండలాల గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రానికి రావాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## కుల అహంకారులను వెంటనే అరెస్టు చేసి పసికందు చావుకు కారకులను శిక్షించాలి

### జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశు రాం

కీసర, ఫిబ్రవరి 24,(అక్షర గళం) :



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రజక కులస్తుల పై జరిగిన దాడిలో రెండు నెలల పసికందు మరణించడం విషాదకరం అని జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం అన్నారు. సోమ వారం మీడియాతో మాట్లాడుతూ రజక కులస్తుల పై జరిగిన దాడినీ ఆయన ఖండించారు. కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్ష చూపించడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో అగ్రవర్ణ దూరహంకారా పాలనకు పరాకాష్ట దళితులు, బీసీలు, వెనుకబడిన వర్గాల పై జరుగుతున్న దాడులకు కారణం నేటి ప్రభుత్వాలే అని ఆయన అన్నారు. ఆధునిక కాలంలో కులాలను , మత లను ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వన్నీ ఆయన తప్పుబట్టారు. అగ్రవర్ణ కుల అహంకారులను చీల్చిచెండాలని, ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ పౌరునికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో దళిత బహు జనులు అంతా ఈ ఘటనను వ్యతిరేకిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ఈ ఘటన మీద ప్రభుత్వం స్పందించలేదు అంటే, ఈ ప్రభుత్వాలు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయో బిసి సమాజ మంతా గమనించాలని. ఇప్పటికైనా జిల్లా అధి కార యంత్రాంగం స్పందించి, ఘటనకు బాధ్యు లైన కుల అహంకారులను వెంటనే అరెస్టు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన శిక్ష విధించి మృత శిశువు కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## రహదారుల రెండు వైపులా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలి

### మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి

అక్షర గళం, మల్కాజ్గిరి :

రహదారుల రెండు వైపులా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి బోడుప్పల్ సర్కిల్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి చెత్త సేకరణ నిర్వహణ, స్వచ్ఛ ఆటో వాహనాల ద్వారా చెత్త సేకరణ విధానం , వాటి అవసరాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ ఎ. శైలజ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ( ఎస్. డబ్లు. ఎమ్ ) జాహ్నవి శశాంక్ ని కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ పరిధిలో చెత్త సేకరణ ప్రక్రియ సక్రమంగా జరుగుతోందా, ఎక్కడైనా లోపాలు ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ లను సమర్థవంతంగా తొలగించి, అక్కడ మళ్లీ చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనంగా, స్వచ్ఛ ఆటో వాహనాల సంఖ్యను పెంచి ఇంటింటి చెత్త సేకరణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా, స్వచ్ఛ ఆటోలకు మాత్రమే అప్పగించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టా లని తెలిపారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలో పరిశుభ్రతను మరింత మెరుగు పర చడం లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఇట్టి పర్యటన లో ఎ.ఇ ( ఎస్. డబ్లు. ఎమ్ ) మహేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఫిబ్రవరి 24 (అక్షర గళం):



న్యాయవాదుల రక్షణ చట్టం రూపకల్పన గూర్చి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తానని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో మంగళవారం బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి న్యాయవాదుల రక్షణ చట్టం రూపొందించి అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ విషయంలో ఎమ్మెల్యేలంతా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నానాటికి న్యాయవాదులపై దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయని వారు విచారం వ్యక్తం చేశారు. గతంలో కూడా అనేకమంది న్యాయవాదులు హత్యలకు గురయ్యారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి వీలైనంత త్వరగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అనువైన ఐదు ఎకరాల స్థలం కేటాయించి భవనం నిర్మించాలని యాధి లాల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి కోర్టు భవన నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. స్థలం కేటాయింపు పూర్తి కాగానే భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. చట్టాలు ,న్యాయ వ్యవస్థ గురించి న్యాయవాదులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. సమాజసేవ, ప్రజా చైతన్య కార్యక్రమాలలో న్యాయవాదులు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, న్యాయవాదులు గణేష్ , రామకృష్ణ, విజయ్ కుమార్, శిరీష్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదంలో గాయపడ్డ బాధితునికి ఆర్థిక సాయం అందజేసిన వార్డు కౌన్సిలర్ కోడల లలిత గణేష్ యాదవ్

కల్వకుర్తి ఫిబ్రవరి 24 (అక్షర గళం ):

కల్వకుర్తి మున్సిపాలిటీ లోని పరిధిలోని ఎనిమిదవ వార్డుకు చెందిన కడారి బాలరాజ్ గత ఐదు రోజుల క్రితం బైక్ నుండి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు ఈ విషయాన్ని తెలుసుకున్న వార్డ్ కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్ మంగళవారం అతని నివాసానికి వెళ్లి పరామర్శించి 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డు కాలనీవాసులు యాదయ్య బిక్షపతి నరసింహ కాలనీవాసులు ఉన్నారు.

## కల్తీపాల ఘటనలో వ్యాపారి గణెళిశ్‌పై కేసు

**రాజమండ్రి:** రాజమండ్రి కల్తీ పాల ఘటనపై విచారణ అధికారి కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ విచారణ చేపట్టారు. పాల వ్యాపారి అడ్డాల గణెళిష్ నిర్వహిస్తున్న వరలక్ష్మి డెయిరీని సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ దేవకుమార్ మాట్లాడుతూ.. పాల వ్యాపారి గణెళిష్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు. నిందితుడిపై వివిధ సెక్షన్లు నమోదు చేశామని వెల్లడించారు. పాల వ్యాపారి గణెళిష్ వరలక్ష్మి మిల్క్ డెయిరీని అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నాడని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు, లాభాపేక్షతో పాలల్లో నీళ్లు కలిపి ప్రజలకు పోసేవాడని చెప్పారు. ఈ నెల 14వ తేదీన పాలు తక్కువగా సేకరించడం వల్ల పాలు చిక్కగా కనిపించేందుకు యూరియా, డిటర్జెంట్ పొడి, నూనె వంటి పదార్థాలు కలిపి కల్తీ చేశాడన్నారు. కల్తీ చేసిన పాలను ఫ్రిజ్‌లో నిల్వ చేయడం వల్ల కూలెంట్ ఆయిల్ లీకై పాలు కలుషితమయ్యాయని తెలిపారు. అందువల్లే పాలు చేదుగా ఉన్నాయన్నారు.




# ప్రజల సమస్యలను పరిష్కరించాలని వినతి

**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు పలువురు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు.. ఈ సంద౯ర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదే విధంగా పలు కార్యక్రమాలలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు. అదేవిధంగా దుండిగల్ సర్కిల్ బహదూర్పల్లి బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు శివ యాదవ్ పుట్టిన రోజు సం దర్భంగా ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 24 (అక్షర గళం ):**

తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముకురాల ప్రకాష్ గౌడ్ తండ్రి జంగయ్య మృతి చెందారు మంగళవారం విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి మండలం మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఇంద్రకంటి శివకుమార్ గౌడ్ వార్డు మెంబరు రేణు రెడ్డి శెట్టి రాజశేఖర్ బొడ్డే కిషన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పామ్ మధుసూదన్ రెడ్డి మొట్ట ఆంజనేయులు మొట్ట అంజయ్య మాజీ వార్డు మెంబర్ ఏదుల మహేష్ పవన్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కల్వకుర్తి ఫిబ్రవరి 24 (అక్షర గళం):**

కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన బచ్చలకూర బాలమ్మ మృతి చెందింది ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం గ్రామస్తుల ద్వారా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వర్కర్ల దేవయ్య,మాణిక్యరావు,పేర కృష్ణ ,పరుశరాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదవ వార్డులో సమస్యలపై స్పందించిన వార్డ్ కౌన్సిలర్ కోడెల గణేష్ లలిత యాదవ్

**కల్వకుర్తి ఫిబ్రవరి 24 (అక్షర గళం )**




ఎన్నికల్లో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి 8వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దు తానని వార్డు కౌన్సిలర్ కోడెల గణేష్ లలిత యాదవ్ అన్నారు. వార్డులో చెత్తాచెదారం తొ చిదరగా మారి పాములు సంచరిస్తున్నాయని వార్డు ప్రజలు కౌన్సిలర్ కోడెల లలిత గణేశ్ యాదవ్ దృష్టికి స్పందించిన కౌన్సిలర్ మంగళవారం డోజర్ తో ప్రాంతాన్ని శుభ్రంగా చేయించి సమస్యను పరిష్కరించారు వార్డులో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా సమస్యను పరిష్కరించిన సత్వరం పరిష్కరించిన కౌన్సిలర్ కోడల గణేష్ యాదవ్ కు మార్గదర్శి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ కార్యాక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలి

### ప్రజల్లో విశ్వాసం కోసం బాధ్యతగా పనిచేయాలి

### వికాలాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణం

### కేబినేట్ భేటీలో మంత్రులతో సిఎం చంద్రబాబు

**అమరావతి:** ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామ స్థాయి వరకు చేరేలా మంత్రులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. మంత్రులు తమ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఏడాది పొడవునా ప్రజల్లో తిరిగి చేసే సేవలను అసెంబ్లీలో ఒకరోజు సమర్థంగా వివరించగలిగితే, అది ప్రతి ఇంటికీ చేరినట్లే అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి రోజూ ఒక పరీక్షలాంటిదని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అసెంబ్లీలో తమ శాఖలపై పూర్తి అవగాహనతో సమాధానాలు ఇవ్వాలని, స్టేట్మెంట్లు స్పష్టంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. శాఖలపై మరింత పట్టు సాధించి ప్రజలకు సరిగ్గా వివరించాల్సిన బాధ్యత మంత్రులదేనని స్పష్టం చేశారు. వికలాంగుల ధ్రువపత్రాలు కలిగిన వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే ఈ నెల 28న సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. అదే రోజు అసెంబ్లీకి సెలవు ఇవ్వాలని కూడా నిర్ణయించారు. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా రాజకీయాలకే పరిమితమవుతోందని సీఎం విమర్శించారు. అసెంబ్లీ చర్చలు అర్థవంతంగా ఉండాలని, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శ్రీకాకుళంలో డయేరియా కేసులు, రాజమండ్రిలో కల్తీ పాలు ఘటనలకు సంబంధించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని హెచ్చరించారు. అలాగే మంత్రులు, ఎమ్మెల్యేల ప్రసంగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో విశ్లేషిస్తున్నామని సీఎం వెల్లడించారు. అసెంబ్లీలో ఎవరు ఎలా మాట్లాడుతున్నారో, ప్రజలకు ఎంత ఉపయోగపడుతున్నారో పరి శీలిస్తున్నామని తెలిపారు. ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అంతా సమర్థవంతంగా పనిచేయాలని సీఎం పిలుపునిచ్చారు.

# పదేళ్లుగా ఒకే వ్యక్తి పాల పంపిణీ

### 16న 110 కుటుంబాలకు పాల సరఫరా

### పాల కల్తీపై విచారణ సాగుతోంది

### ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్

**అమరావతి:** రాజమహేంద్రవరంలో కల్లోలం సృష్టించిన కిడ్నీ వ్యాధులు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇప్పటివరకు 16 మంది బాధితులను అధికారులు గుర్తించగా.. వారిలో ఐదుగురుబి మృతి చెందారు. ఈ వ్యవహారంపై ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్ మీడియా సమావేశం నిర్వహించారు. బాధితులు ఆ వ్యక్తి నుంచి పదేళ్లుగా పాలు పోయించుకుంటున్నట్లు చెప్పారు. ఇటీవల పాల రుచిలో తేడా వచ్చిందని, వాంతులు కావడంతో అస్వస్థతకు గురై వివిధ ఆస్పత్రుల్లో చేరినట్లు చెప్పారు. బాధితులు ఒకే ప్రాంతం నుంచి రావడంతో వైద్యులకు అనుమానం వచ్చింది. పాలు తాగడం వల్లే ఇలా జరిగిందని వారు అధికారులకు చెప్పారు. ఈ నెల 16న ఆ వ్యక్తి 110 కుటుంబాలకు పాలు పోశారు. 315 మంది నుంచి రక్త నమూనాలు సేకరించాం. కొన్ని పరీక్షలు చేయించాం. నివేదికలు రావాల్సి ఉందన్నారు. పోలీసు ఫోరెన్సిక్ బృందం కూడా నమూనాలు సేకరించింది. కూలెంట్ లీకేజీనే ప్రస్తుత పరిస్థితికి కారణమని ప్రాథమికంగా అంచనాకు వచ్చాం. బాధితుల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. వారు కోలుకునేందుకు మెరుగైన ఔషధాలు ఇస్తున్నాం. ఆయా ప్రాంతాల్లో మరో నెలపాటు పరిస్థితులు పర్యవేక్షిస్తాం. పాల కల్తీ ఎలా జరిగిందనేది విచారణలో తేలుతుంది. కూలెంట్ ఉన్నచోటే ఏదైనా జరిగిందా? అని మాకు అనుమానం ఉందని వీరపాండియన్ వివరించారు. రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటనలో విశాఖపట్నంలో చికిత్స పొందుతున్న ఆరేళ్ల బాలుడు మృతి.. దీంతో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. మరో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# కోటి ఎస్‌బిఐ ఏటిఎం కాల్పుల ఘటన

**హైదరాబాద్:** నగరంలోని కోఠి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద గత నెలలో కాల్పులు జరిగిన కేసును టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛేదించారు. ఈ కాల్పులకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా వారిని పోలీసులు విచారిస్తున్నారు. జనవరి 31న కోఠి ఎస్‌బీఐలో నగదు డిపాజిట్ చేసేందుకు వచ్చిన రిన్షద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. అనంతరం అతడి వద్దనున్న రూ. 6 లక్షల నగదుతో పాటు బాధితుడి వాహనాన్నీ తీసుకుని పరారయ్యారు. ఈ కాల్పుల్లో రిన్షద్ కాలికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే ఘటన స్థలానికి చేరుకుని రిన్షద్‌ను ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్‌బీఐ ఏటీఎం ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాలను పోలీసులు జల్లెడ పట్టారు. ఈ చోరీ అనంతరం నిందితులు కాచిగూడ డీమార్ట్ సమీపంలోని ప్రార్థనా మందిరంలోకి వెళ్లి.. దుస్తులు మార్చుకున్నట్లు గుర్తించారు. తర్వాత వాహనాన్ని రైల్వే స్టేషన్ వద్ద వదిలేసి పరారయ్యారు. అక్కడి నుంచి వారు రైలెక్కి పారిపోయారా? లేక బస్సు కానీ ఇతర వాహనంలో కానీ వెళ్లారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలా నిందితుల్లో ఒకరిని ఫిబ్రవరి 16న హరియాణాలో అరెస్ట్ చేశారు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అందుకోసం ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా రాష్ట్రాల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు గాలించి ఎట్టకేలకు మరో నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. వీరిని మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది.

# వైకాపా హయాంలో కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూల తయారీ

వైకాపా హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని ఆక్షేపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'మహాపాపం' పేరిట వైకాపా హయాంలో లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన వివరించారు. రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేశారు. సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించింది. అందుకే ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించాం. లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక విషయాల్లో తప్పులు చేశారు. 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారు. రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారు. ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలింది. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని నేను సొంతంగా ఏమీ చెప్పలేదు. ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పా. ఆ భగవంతుడే నాతో చెప్పించాడని చంద్రబాబు అన్నారు. గత వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు చూశామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేవాలయాలపై దాడులు జరిగాయని ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు. రాముడి విగ్రహం ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే తనపైనే దాడికి దిగారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రక్షాళన కోసం ఈవోను నియమించామని చెప్పారు. తన దృష్టికి వచ్చిన నేషనల్ డైయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ రిపోర్ట్ వివరాలు వెల్లడించానని తెలిపారు. శ్రీవారి లడ్డూ విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో తప్పు చేశారంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కుట్ర కోణాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 59.71లక్షల కేజీల రసాయనాలతో కూడిన నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారని వివరించారు. తద్వారా రూ. 234.51 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారంటూ వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాబ్‌ల కళ్లుగప్పి నెయ్యి టెండర్లు దక్కించుకున్నారని విమర్శించారు. 2019 - 24 మధ్య రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని పేర్కొన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని సీఎం చంద్రబాబు గణాంకాలతో సహా వివరించారు. 2026 జనవరి 23న ఈ కల్తీ లడ్డూ వ్యవహారంలో సీబీఐ చార్జ్‌షీట్ వేసిందని గుర్తు చేశారు. అలిపిరి ఘటనలో శ్రీవేంకటేశ్వర స్వామి వారే తన ప్రాణాలను కాపాడారని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. కల్తీ నెయ్యి వినియోగం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సిట్ వేయాలని ఆలోచించినట్లు ఏపీ సీఎం తెలిపారు. సిట్ ఏర్పాటును వైసీపీ నేతలు సుప్రీంకోర్టులో సవాల్ చేశారని గుర్తు చేశారు. రాజకీయ వివాదం ఉండొద్దనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో సిట్ ఏర్పాటు చేశామని వివరించారు. సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీం సూచించిందన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపిందని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినందుకే ఏకసభ్య కమిటీ అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సీబీఐ రిపోర్టుతోపాటు ఫోరెన్సిక్ ఆధారాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. 2020 జనవరి, ఫిబ్రవరిలో టెండర్ల నిబంధనలు మార్చారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నాణ్యతా ప్రమాణాలకు సైతం వారు తిలోదకాలిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 మేలో భోలేబాబా సంస్థపై ఫిర్యాదు, విచారణకు ఆదేశించారన్నారు. 2022 ఆగస్టులో బీటా సిటోస్టిరాల్‌తో రసాయనాలు కలిశాయని నివేదిక వచ్చిందని చెప్పారు. దానిని సైతం తొక్కిపెట్టారన్నారు. 2024 జులై 23న రిపోర్ట్ వచ్చిందని.. అందులోని అంశాలనే భగవంతుడు తనతో చెప్పించాడని సీఎం



# మైనార్టీ కళాశాలలో ఘనంగా ఇఫ్తార్ విందు

**కల్వకుర్తి ఫిబ్రవరి 24 (అక్షర గళం):**

రంజాన్ మాసం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ కళాశాలలో మంగళవారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్, వైస్ ఛైర్మన్ షానవాజ్ ఖాన్, వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. పవిత్ర మాసంలో అందరూ కలిసి విందు ఆరగించడం సంతోషంగా ఉందని, మత సామరస్యానికి ఇది నిదర్శనమని వారు పేర్కొన్నారు

# నేడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన.

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి.

**కల్వకుర్తి ఫిబ్రవరి 24( అక్షర గళం) :**




బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ షెడ్యూల్ ఖరారు అయినట్లు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం మీడియాకు తెలిపారు. బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉదయం 9:30 గంటలకు హైదరాబాదు నుండి నాగర్ కర్నూలుకు బయలుదేరుతారని అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్ష నేపథ్యంలో నిరుపేద కుటుంబం పై జరిగిన దాడిలో మరణించిన రెండు నెలల వసి పాప కుటుంబాన్ని పరామర్శిస్తారని ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ గోలి శ్రీనివాసరెడ్డి పాల్గొంటారని కల్వకుర్తి నుండి బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొనాలని గోలి శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# అమెరికాలో హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నుంచి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅరుదైన ఆహ్వానం గర్వకరణం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 24 (అక్షర గళం):**



మొదటిసారి నిర్వహిస్తున్న ఏఐ పాలసీ సింపోజియంపై ప్రసంగించాలని అమెరికాలో నిర్వహిస్తున్న ఫార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నుంచి తెలంగాణ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం లభించడం గర్వించదగ్గ విషయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ భారతదేశం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరికి ఆహ్వానం అందడం గొప్ప విశేషం అని అన్నారు డేటా సెంటర్లు ఎనర్జీ సిస్టమ్స్ కంప్యూటర్ కారిడార్స్ ప్రభావం పై ప్రధాన చర్చ అక్కడ ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు.




# ఎంఐఎం ఆధ్వర్యంలో ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్ కు సన్మానం

**కల్వకుర్తి ఫిబ్రవరి 24 (అక్షర గళం ):**

కల్వకుర్తి మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన 8వ వార్డు కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్ ను మంగళవారం ఎంఐఎం ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు సారు పర్వేజ్ చోటు మోబిన్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్‌పేటలో తీవ్ర విషాదం

## కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య

### హోటల్ నడుపుతూ దర్జాగా బతుకుతున్న కుటుంబం

### ఆర్థిక సమస్యలే కారణమంటూ సూసైడ్ నోట్

### దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటలో విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతులను భర్త రామరాజు (55), ఆయన భార్య మాధవి (50), కుమారుడు శశాంక్ (24)గా గుర్తించారు. తొలుత మాధవిని రామరాజు, శశాంక్ ఊపిరాడకుండా చేసి చంపేశారు. అనంతరం వారిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. హోటల్ వ్యాపారంలో నష్టం, అప్పుల వారి వేధింపులతో ఈ ఘటన జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. వీరు ఎన్నో ఏళ్లుగా హోటల్ బిజినెస్ చేస్తున్నారు. కానీ ఏం కష్టం వచ్చిందో తెలియదు? అర్ధాంతరంగా ఈ కుటుంబం తనువు చాలించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. తమ మృతికి ఆర్థిక భారం కారణం అంటూ సూసైడ్ నోట్ రాశారు. నిజంగానే వ్యాపారంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయా? లేక పరువు పోతుందేమోనన్న భయంతో ముగ్గురు సూసైడ్‌కు పాల్పడ్డారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అంబర్ పేట్ లోని బాపూజీ నగర్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ల్యాండ్ మార్క్ హోటల్ యజమాని కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య పాల్పడ్డారు. మృతులను రామ్‌రాజ్, మాధవి, శశాంక్‌గా గుర్తించారు. హైదరాబాద్ అంబర్ పేట్‌లో ల్యాండ్‌మార్క్ హోటల్ యజమాని రామ్‌రాజ్ ఫ్యామిలీ సూసైడ్ చేసుకున్న వార్త స్థానికంగా కలకలం సృష్టించింది. రామ్ రాజ్ ఫ్యామిలీ ఎన్నో ఏళ్లుగా అంబర్‌పేట్‌లోనే నివాసం ఉంటున్నారు. సొంతిల్లు.. పెద్ద భవనం.. కోట్లలో ఆస్తులు ఉన్నాయి. కానీ ముగ్గురు సూసైడ్ చేసుకోవడంపై అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.. రామ్ రాజ్ ముందు భార్య మాధవిని చంపి, అనంతరం తానూ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు రామ్‌రాజ్ కుమారుడు శశాంక్ తన ఎడమ చేయి కోసుకుని సూసైడ్ చేసుకున్నాడు. కానీ అతను చనిపోకపోవడంతో ఇంట్లోనే ఉరేసుకున్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం నుంచి పోలీసులు సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో చనిపోతున్నట్టు రామ్‌రాజ్ సూసైడ్ నోట్ రాసినట్లు పోలీసులు తెలిపారు. తన ఆస్తులు మొత్తం తన కూతురికేనంటూ వీలునామా కూడా రాసినట్లు సమాచారం. ప్రస్తుతం రామ్‌రాజ్ కూతురు అమూల్య కొంపల్లిలో ఉంటున్నట్లు తెలుస్తోంది. సూసైడ్ నోట్ ఆధారంగా విచారణ చేస్తున్నారు పోలీసులు. రామ్‌రాజ్ కూతురు ఏదైనా కోణంలో అనుమానం వ్యక్తం చేస్తే.. ఆ దిశగా కూడా విచారణ చేస్తామని చెప్పారు పోలీసులు. ల్యాండ్‌మార్క్ హోటల్ యజమాని కుటుంబం మృతిపై రామ్‌రాజ్ అన్న జగదీశ్ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఆర్థిక ఇబ్బందులు పెద్ద సమస్య కాదని, తమది వెల్ సెటిల్డ్ కుటుంబం అని చెప్పారు. తమకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేవంటున్నారు జగదీష్. నా తమ్ముడు ఫ్యామిలీ సూసైడ్ ఎందుకు చేసుకున్నారో.. అసలు ఏం జరిగిందో తెలియడం లేదని కంటతడి పెట్టారు. మరోవైపు తెల్లవారు 3 గంటల 15 నిమిషాలకు రవి అనే మిత్రుడికి రామ్ రాజ్ వాట్సాప్‌లో సూసైడ్ చేసుకున్నామని మెసేజ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. తన మిత్రుడు రామ్ రాజ్ ఇంటికి వచ్చి చూసేసరికి భార్యభర్తలు ఇద్దరు ఉరేసుకుని కనిపించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు రవి. రామ్ రాజ్.. అంబర్‌పేట్‌లో ల్యాండ్ మార్క్ హోటల్, మల్లేపల్లిలో బిరియాని సెంటర్, మల్లాపూర్‌లో కింగ్స్ హోటల్, చక్రిపురంలో మరొక హోటల్ నిర్వహిస్తున్నారు. ఐతే ఎవరైనా అప్పులు ఇచ్చిన వారు భయపెడితే చనిపోయారా ఎవరైనా భయపెట్టారా ఇలా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు పోలీసులు.

---

## ఎంతకాలం ఉంటానో తెలియదు..

**వాషింగ్టన్:** నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?' అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్ట్స్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది.తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు. 2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

## ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలు

**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన 'షర్ట్‌లెస్' నిరసనకు సంబంధించి.. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిరసన గురువారం సమ్మిట్ ఎగ్జిబిషన్ హాల్‌లో జరిగిన సంగతి తెలిసిందే. ఐదుగురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు షర్టులు విప్పేసి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా సందేశాలు రాసిన టీ-షర్టులు పట్టుకొని నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు గుప్పించారు. సెక్యూరిటీ సిబ్బంది.. వారిని వెంటనే బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన తర్వాత ఏడుగురు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.మంగళవారం ఢిల్లీ పోలీసులు ఉదయ్ భాను

---

# మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గుదల

### 20 నెలల్లో రాష్ట్రంలో నేరాలు 6.6 శాతం తగ్గాయి

### ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదు

### మండలిలో చర్చ సందర్బంగా హోంమంత్రి అనిత వెల్లడి

**అమరావతి:** కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని, ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యల వల్లే 20 నెలల్లో రాష్ట్రంలో నేరాలు 6.6 శాతం తగ్గాయని, పోక్సో కేసులు 8 శాతం, మహిళలపై హత్యలు 45శాతం, సామూహిక అత్యాచారాలు 64 శాతం తగ్గాయని తెలిపారు. గతంలో కేసులు నమోదు కాలేదని, కానీ తాము ప్రతి కేసును నమోదు చేయడంతో నేరాల సంఖ్య తెలుస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలు లేవు కాబట్టే పెట్టుబడులు, పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, బయటకు వచ్చిన మహిళ తిరిగి ఇంటికి వెళ్తుందో లేదో తెలియని దుస్థితి ఉండేదని అనిత విమర్శించారు. గత ప్రభుత్వం ఎ÷-లాన్ ఆఫ్ ఆక్షన్ ఇవ్వకపోవడం వల్ల రూ. 180 కోట్ల కేంద్ర నిధులు కోల్పోయామని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే ఇంట్లో దొంగతనం కేసులో వైసీపీ గ్రామ సర్పంచ్ అరెస్టయ్యారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాల కోసం వాడకోవడం లేదని, అందువల్లే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 25 శాతం తగ్గాయని అనిత పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నామని, ఇప్పటివరకు 96,940 కేజీల గంజాయి సీజ్ చేశామని తెలిపారు. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబోలేటరీ భవన నిర్మాణాన్ని జగన్ ఆపేశారని, తాము ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రప్పా.. రప్పా.. నరుకుతాం' అని శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ రెచ్చగొట్టేలా మాట్లాడితే కేసు ÷ల్ చేశామని, వైసీపీ కార్యకర్తలు అసభ్యంగా మాట్లాడితే దాన్ని జగన్ సమర్థించడం దారుణమని అన్నారు. గీత దాటి రెచ్చ గొడుతూ మాట్లాడినా చూస్తూ ఊరుకునేందుకు ఇక్కడ సీఎంగా ఉన్నది జగన్ కాదని, చంద్రబాబు అని అనిత పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు చేసిన ఆరాచకాల ఫలితంగానే వారు 151 నుంచి 11 సీట్లకు దిగజారారని విమర్శించారు.

---

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

### ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి డిపించాలన్నదే మా అజెండా

### తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'

### 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్:**తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్టీసీసీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాటా డుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ - ప్యూర్ - రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే 'ఎకో సిస్టం'కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరో స్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

---

# 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

### అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి

### పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్

**హైదరాబాద్:** రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెంట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గా÷-జడెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమ్జం÷న్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖి.ఖీ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

---

## వైరాలో భారీగా గంజాయి పట్టివేత

**ఖమ్మం:** ఖమ్మం జిల్లా వైరాలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా రవాణా అవుతున్న 101.2 కిలోల ఎండు గంజాయితో పాటు 2.7 కిలోల హాషీష్ ఆయిల్‌ను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ అనుమాస్పదంగా ఉన్న హర్యానా నెంబర్ ప్లేట్ కలిగిన కారును ఆపి చెక్ చేసింది. తనిఖీల్లో గంజాయి, హ్యాషిష్ ఆయిల్ బయటపడింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన మహమ్మద్ అస్లాంను పోలీసులు అరెస్ట్ చేశారు. కారు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. వైరా ఎక్సైజ్ స్టేషన్‌కు నిందితుడిని అప్పగించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల విలువ సుమారు 67.20 లక్షల రూపాయలుగా తెలుస్తోంది.

## హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్

'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల్లో బ్యాంకు అధికారులు కూడా ఉన్నారు. 32 బృందాలతో 16 రాష్ట్రాల్లో 10 రోజుల పాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. నిందితులపై దేశవ్యాప్తంగా 1,055 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటి వరకు వీరు పలు సైబర్ నేరాల్లో రూ.127 కోట్లకు పైగా మోసాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. వారి నుంచి రూ.36 లక్షల నగదుతో పాటు 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్‌కార్డులు, 152 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 234 డెబిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## కన్నతల్లి కరకశత్వం

**హైదరాబాద్:** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. రెండు నెలల బాలుడిని కన్న తల్లి అత్యంత దారుణంగా హత్య చేసింది. బాలుడిని కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చంపింది. ఏడవకుండా నోట్లో బట్టలు కుక్కి, కాళ్లు కట్టేసి మరి హత్య చేసింది. బౌరంపేట్ ప్రాంతంలో ఈ అమానుష ఘటన జరిగింది. ఈ ఘటనపై స్థానికుల పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుండిగల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బిహార్ కు చెందిన కుటుంబం బౌరంపేట్‌లోని ఓ కన్‌స్ట్రక్షన్ సైట్ వద్ద పని చేస్తున్నట్లు సమాచారం.నవమోసాలు మోసిన బిడ్డను అతి దారుణంగా చంపడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అసలు పసిబిడ్డను చంపడానికి ఆమెకు మనస్సు ఎలా వచ్చిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ తల్లి ఇలా ఎందుకు చేసిందో తెలియాల్సి ఉంది. అలానే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు వివరాలు సేకరించారు.

## ప్రజాజీవితంలోకి రావాలనే అజ్ఞాతం వీడాం

**హైదరాబాద్:** మావోయిస్ట్ పార్టీకి చెందిన అగ్రనేతలు డిజిపి ఎదుట లొంగిపోయారు. అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. ఈ సందర్భంగా దేవ్‌జీ మీడియాతో మాట్లాడుతూ.. 'అనారోగ్య కారణాల రీత్యా నేను లొంగిపోయాను. రహస్య జీవితం నుంచి బహిరంగ జీవితం గడపాలని భావిస్తున్నాను. దశాబ్దాల కాలం నుంచి నేను నమ్మిన సిద్ధాంతాల ప్రకారమే ప్రజల కోసం పనిచేస్తాను. ప్రజల సమస్యలపై ప్రజల్లో ఉండి పోరాటం చేస్తాను. త్వరలో రాజకీయ ప్రవేశం చేసి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని భావిస్తున్నాను. మీరు అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పే పరిస్థితిలో లేను. నేను ఏది మాట్లాడినా అపార్థాలకు దారితీసే విధంగా ఉంటుంది. నేను రాజకీయ జీవితం కొనసాగించాలని కోరుకుంటున్నాను. మీరడిగే ప్రశ్నలకు నేను చెప్పే జవాబు.. రాజకీయ జీవితానికి ఇబ్బంది కలిగించవద్దని అన్ని విషయాలు పంచుకోవడం లేదు' అని అన్నారు. మల్లా రాజిరెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజలతో కలిసి పనిచేయాలని భావిస్తున్నాం. ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తాం. చట్ట ప్రకారమే పోరాటం చేయాలని లొంగిపోయాం. మావోయిజం అనేది ఎప్పటికీ అంతం కాదు. కొన్ని ప్రశ్నలను ప్రభుత్వంతో చర్చిస్తాం. త్వరలో అన్ని ప్రశ్నలకు జవాబు చెప్తాం' అని అన్నారు.

## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

**హైదరాబాద్:** ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.

## పశు వైద్యశాల ఆధునీకరణకు చర్యలు

**అమరావతి:** పశు వైద్యశాలల్లో సౌకర్యాలు, ఉపకరణాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఉచితంగా మందుల సరఫరా చేస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాలు సందర్భంగా రాష్ట్రంలోని పశు వైద్యశాలల్లో సౌకర్యాల కొరత, వైద్యుల నియామకాలపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుసమాధానం ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమైన శాఖలకు తాళాలు వేశారని.. అన్ని శాఖల్లో నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. ఇబ్బందులను సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి వివరించారు. వెటర్నరీ ఆసుపత్రుల భవనాలు చాలా వరకు శిథిలావస్థకు చేరాయని చెప్పారు. 2014-19 మధ్య కాలంలో నాబార్డ్ నిధులతో 326 భవనాలు మంజూరు చేశామని.. వాటిలో కొన్ని భవనాల నిర్మాణాలను అప్పట్లో పూర్తి చేశామని గుర్తుచేశారు. అయితే.. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక కొత్త భవనాల నిర్మాణం నిలిపేసిందన్నారు. ఈ ఏడాది బ్జడెట్‌లో భవనాల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.

## ఇంటర్, టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ సేవలు

**హైదరాబాద్:** పరీక్షలు జరిగే రోజుల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పదో తరగతి, ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు చూపిస్తే కోరిన చోట బస్సు ఆపేలా వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు, మార్చి 14వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు జరగనుండటంతో.. పరీక్షల సమయంలో అదనంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకున్నట్టు ఆర్టీసీ అధికారులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు బస్సుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో స్టాప్ లేకున్నా.. కోరిన చోట బస్సులు ఆపి విద్యార్థులను దింపేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

## అసెంబ్లీని సందర్శించిన విద్యార్థులు

**అమరావతి:** బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం రాష్ట్ర అసెంబ్లీని సందర్శించారు. అసెంబ్లీ సమావేశాలు వీక్షించేలా విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే 30 మంది 9వ తరగతి విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు కె. నిరీక్షణరావు ఆధ్వర్యంలో అసెంబ్లీ సమావేశాలను వీక్షించారు. అసెంబ్లీ జరుగుతున్న తీరును విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఫొటోలు దిగారు. పాఠశాల సోషల్ టీచర్ మాజేటి వెంకటేశ్వరరావు, సైన్స్ ఉపాధ్యాయురాలు స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

## కబేళాకు తరలిస్తున్న గోవుల పట్టివేత

**హైదరాబాద్:** రాజేంద్రనగర్ పరిధిలోని ఆరంఘర్ చౌరస్తాలో భారీ కంటైనర్‌లో గోవులను తరలిస్తుండగా గోరక్షక్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కంటైనర్ డ్రైవర్‌పై స్థానికులు, గోరక్షక్ కార్యకర్తలు దాడికి దిగారు. ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చెలరేగడంతో ఉద్రిక్తత నెలకొంది. భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడి వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. గోవులను గోశాలకు తరలించాలని గో రక్షక్ కార్యకర్తలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లో నకిలీ టీ పౌడర్ అమ్మకాలు

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో కల్తీ టీ పౌడర్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. టాస్క్‌ఫోర్స్, వెస్ట్ జోన్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి నిందితుడైన ఫతేనగర్ నివాసి జగన్నాథ్ బిష్ణోయ్‌ను అరెస్ట్ చేశారు. కోకోపీట్, బెల్లం నీరు, సింథటిక్ ఫుడ్ కలర్స్‌తో కల్తీ టీ పొడిని జగన్నాథ్ తయారు చేస్తున్నాడు. ఒక కిలో టీ పౌడర్ తయారీ కోసం 50 గ్రా. కోకోపీట్ మిశ్రమం ఉపయోగిస్తున్నాడు. అలాగే సన్‌సెట్ ఎల్లో, టార్ట్రాజిన్ రంగులను వినియోగిస్తున్నాడు. దాడులకు పాల్పడిన పోలీసులు నిందితుడి వద్ద నుంచి 120 కిలోల కలర్ మిక్స్‌డ్ టీ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు . అలాగే 30 కిలోల నేచురల్ టీ పౌడర్, 138 కిలోల కోకోపీట్ మిక్స్, 800 గ్రా. సన్‌సెట్ కలర్, 700 గ్రా. టార్ట్రాజిన్ స్వాధీనం చేసుకున్నారు. జగన్నాథ్ ఈ కల్తీ టీ పౌడర్‌ను స్థానిక టీ స్టాల్స్, డీలర్లకు అధిక ధరకు సరఫరా చేస్తున్నాడు.

## సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

**హైదరాబాద్:** ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలోతెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు, తె లం గా ణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## కొండప్రాంతాల్లో రహదారుకలు అడవితల్లి బాట

**అమరావతి:** గిరిజన గ్రామాలు, కొండ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల కోసం 'అడవితల్లి బాట' కార్యక్రమం చేపట్టినట్లు అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రూ.1,077 కోట్లతో ఈ కార్యక్రమం అమలవుతోందని.. దీని ద్వారా సుమారు 4 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరుగుతోందని మంత్రి వివరించారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు తొమ్మిదో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ 'అడవితల్లి బాట' కార్యక్రమంపై ప్రశ్న లేవనెత్తారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సభలో లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానం ఇచ్చారు. మన్యం ప్రాంతంలో సరైన రోడ్లు లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడేవారని మంత్రి అన్నారు. అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యం కోసం డోలీల ద్వారా రోగులను తరలించాల్సి వచ్చేదని చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితిని మార్చాలనే ఉద్దేశంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని చేపట్టారని నాదెండ్ల మనోహర్ వివరించారు. అలాగే ఒడిశా సరిహద్దులోని కొటియా గ్రామాల సమస్యను కొణతాల రామకృష్ణ సభలో ప్రస్తావించారు. ఈ గ్రామాల ప్రజలు రెండు రాష్టాల్లో ఓటుహక్కును కలిగి ఉన్నారన్నారు.

## మృతి చెందిన సభ్యులకు అసెంబ్లీ సంతాపం

**అమరావతి:** మంగళవారం శాసనసభలో పలువురు దివంగత నేతలకకు నివాళి అర్పించారు. ఇటీవల మరణించిన పలువురు మాజీ శాసనసభ్యులకు సభ సంతాపం తెలియజేసింది. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి, విజయవాడ వెస్ట్ మాజీ ఎమ్మెల్యే ఆసిఫ్ పాషా, రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర ప్రసాద్, పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే గంటె సుమన్, శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండు అప్పల సూర్యనారాయణ, తాడేపల్లిగూడెం మాజీ ఎమ్మెల్యే ఈలి వరలక్ష్మి, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే రత్నాబాయి మృతి పట్ల సభ సంతాపం తెలిపింది.

# ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహార పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి-పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదిరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పౌడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసా యనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్త మవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయట పడ్డది.

# పెళ్లి పేరుతో యువతులకు మోసం

**వెలుగులోకి వచ్చిన యువకుడి బాగోతం**

**ఉప్పల్‌లో ఓ పాస్టర్‌పై మహిళ ఫిర్యాదు**

**రంగంలోకి దిగి దర్యాప్తుచేస్తున్న పోలీసులు**

**హైదరాబాద్:** పెళ్లి పేరుతో యువతులకు వల వేస్తున్నారు కేటుగాళ్లు. వారిని శారీరకంగా ఉపయోగించుకుని.. పైగా డబ్బు తీసుకుని మోసం చేస్తున్నారు. తాజాగా ఇలాంటి ఘటనలు రెండు వెలుగులోకి వచ్చాయి. షాదీ డాట్ కామ్‌లో పరిచయం చేసుకుని మహిళలను మోసం చేస్తున్న వ్యక్తిపై ఓ మహిళ పోలీసులను ఆశ్రయించింది. మరోవైపు ప్రేమ పేరుతో వల విసురుతున్న ఓ పాస్టర్ బాగోతం వెలుగులోకి వచ్చింది. పెళ్లి కోసం ఈ మధ్య చాలా మంది మ్యారేజ్ వెబ్‌సైట్లను ఆశ్రయిస్తున్నారు. అందులో షాదీ డాట్ కామ్ కూడా ఒకటి. కానీ కొంత మంది కేటుగాళ్లు.. ఆయా వెబ్‌సైట్స్‌లో తమను తాము పెళ్లి కాని యువకులుగా రిజిస్టర్ చేసుకుంటున్నారు. ఆ తర్వాత మెల్లగా ఫోన్ నంబర్ సేకరించి.. మాయమాటలతో యువతులకు వల విసురుతున్నారు. ఐతే ఒంటరి మహిళలనే వారు టార్గెట్ చేస్తూ అందిన కాడికి దోచేస్తున్నారు. చిన్న రంగా నాయక్ హైదరాబాద్ మల్కాజిగిరిలో ఉంటున్నాడు. షాదీ డాట్ కామ్‌లో ఒంటరి మహిళలను ఇతడు టార్గెట్ చేసుకుంటున్నాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మిస్తాడు. తన మాయ మాటలతో నిజంగానే పెళ్లి చేసుకుంటానని నమ్మేలా చేయడం ఇతని స్పెషాలిటీ. అలాగే బాలాపూర్ మండలం మీర్‌పేట్‌లో ఉండే భవానీ అనే మహిళకు వల విసిరాడు. ఆమె ఫోన్ నంబర్ తీసుకుని.. పెళ్లి చేసుకుంటానని పూర్తిగా నమ్మించాడు. చివరకు తనకు ఖర్చులు ఉన్నాయంటూ క్రమక్రమంగా ఆమె వద్ద నుంచి 30 లక్షల రూపాయల వరకు వసూలు చేశాడు. తన ఖర్చుల కోసం అవసరాలు తీరిపోగానే.. ఇల్లు నిర్మించుకుందామని చెప్పాడు. కానీ డబ్బులు తీసుకుని ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో భవానీ షాకైంది. గతంలోనూ ఇలాగే తప్పుడు పేర్లతో షాదీ డాట్ కామ్‌లో చిన్న రంగనాయక్ పలువురు మహిళలను మోసం చేసినట్లు భవానీ గుర్తించింది. అలాంటి వ్యక్తిని అరెస్ట్ చేసిన కఠిన శిక్ష పడేలా చేయాలని కోరుతోంది. మరోవైపు హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో ఓ పాస్టర్ బాగోతం వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్యకు విడాకులు ఇచ్చేసి.. ప్రేమ పేరుతో మహిళలకు వల విసురుతున్నాడు. అతని పేరు సందీప్ వడేగర్. ఉప్పల్‌లో నివాసం ఉంటూ లివింగ్ వే చర్చి పాస్టర్‌గా పని చేస్తున్నాడు. తన భార్యకు విడాకులు ఇచ్చేశాడు. ప్రేమ, పెళ్లి పేరుతో ఓ మహిళను ట్రాప్ చేశాడు. ఆమెకు శారీరకంగా దగ్గరయ్యాడు. ఆమె ప్రభుత్వోద్యోగం చేస్తుండడంతో వచ్చిన జీతం తీసుకుంటూ ఆమెను నిత్యం వేధిస్తున్నాడు. ఐతే అతని వేధింపులు తట్టుకోలేక పాస్టర్ సందీప్ ఆగడాలపై ఆ మహిళ ఆరా తీసింది. సందీప్‌కు అతని స్నేహితుడి భార్యతో వివాహేతర బంధం ఉన్నట్లు గుర్తించింది. దీనిపై అతన్ని నిలదీయడంతో ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరించాడు. సందీప్ బెదిరించడంతో.. ఆ మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఈ క్రమంలో నిందితుడు పాస్టర్ సందీప్ వెనుక సికింద్రాబాద్‌లోని మరో చర్చి ఫాదర్ ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం పోలీసులు మహిళ స్టేట్‌మెంట్ రికార్డ్ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నైపుణ్యాభివృద్ధి..అభివృద్ధి వ్యూహం

**అడ్వాన్స్డ్ స్కిల్ సెంటర్లుగా ప్రభుత్వ ఐటీఐలు**

**పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళిక**

**కార్మిక శాఖా మంత్రి డా. జీ వివేక్ వెంకటస్వామి**

**హైదరాబాద్:** తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి ఒక శాఖ మాత్రమే కాదు అభివృద్ధి వ్యూహంగా మారిందన్నారు కార్మిక శాఖా మంత్రి డా. జీ వివేక్ వెంకటస్వామి. గత కొన్ని సంవత్సరాలుగా ఐటీఐలు మరియు శిక్షణా మౌలిక వసతులను ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్డ్ స్కిల్ సెంటర్లు గా మారుస్తున్నామని చెప్పారు. ఆధునిక యంత్రాలు, డిజిటల్ పరికరాలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళికలను అమలు చేస్తున్నామని వివరించారు. కన్హా శాంతి వనంలో నిర్వహించిన ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ 2025?26 దక్షిణ ప్రాంత పోటీల ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఎ÷-లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ క్రాంతి వేస్లీ, ఐఏఎస్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సౌత్ ఇండియా స్థాయి పోటీలలో మొత్తం 63 నైపుణ్య విభాగాల్లో 350కి పైగా పోటీదారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా 123 మంది యువతులు పాల్గొనడం ప్రోత్సాహకరంగా నిలిచింది. సంప్రదాయంగా పురుషా ధిక్య ంగా భావించే కేబినెట్ మేకింగ్, కార్పెంట్రీ, ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్స్, ప్లంబింగ్, హీటింగ్ వంటి రంగాల్లో 20 మంది మహిళలు పోటీ చేయడం సామాజిక మార్పుకు నిదర్శనంగా నిలిచింది. 3డి డిజిటల్, అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోనమస్ మొబైల్ రోబోటిక్, బ్యూటీ థెరపీ, బ్రిక్ లేయింగ్, కేబినెట్ మేకింగ్, కార్పెంట్రీ తదితర విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు మంత్రి గారు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలను ప్రదానం చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి జి. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఈ రోజు కేవలం సర్టిఫికెట్ల గురించినది కాదు. ఇది కృషి, క్రమశిక్షణ, అంకితభావం మరియు ప్రతిభను గౌరవించే రోజు. ఇక్కడ ఉన్న యువతను చూసినప్పుడు దేశ భవిష్యత్తుపై అపారమైన విశ్వాసం కలుగుతోంది అన్నారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ విద్యాసంస్థలు మరియు పరిశ్రమల మధ్య వారధిగా కీలక పాత్ర పోషిస్తోందని, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కరణ సామర్థ్యం, డిజిటల్ లిటరసీ వంటి అంశాలను శిక్షణలో భాగం చేశామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఏరోస్పేస్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేంద్రంగా ఎదిగిందని, అందుకే ఎఐ, రోబోటిక్స్, మెకాట్రానిక్స్, డేటా అనలిటిక్స్, గ్రీన్ టెక్నాలజీస్ వంటి రంగాల్లో నైపుణ్యా భివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. 'నైపుణ్యాభివృద్ధి కేవలం ఉపాధి కోసం మాత్రమే కాదు, సాధికారత కోసం కూడా. ఒక యువకుడు లేదా యువతి నైపుణ్యం నేర్చుకుంటే ఆత్మవిశ్వాసం పెరుగు తుంది, గౌరవం వస్తుంది, స్వతంత్రత సాధ్య మవుతుంది. నైపుణ్యం ఉన్న వారు అవ కాశాల కోసం ఎదురుచూడరు, వారు అవ కాశాలను సృష్టిస్తారని మంత్రి స్పష్టం చేశారు.

# కల్తీ నెయ్యిపై తలోమాట

**లోకేశ్ తీరుపై మండిపడ్డ బొత్స**

**అమరావతి:** నారా లోకేష్ వ్యాఖ్యలపై శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ కౌంటర్ ఇచ్చారు. వెయ్యిలోపు కిలో నెయ్యి దొరికితే కల్తీ అని లోకేష్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. 'హెరిటేజ్ 750 ఎంఎల్ నెయ్యి రిలయన్స్‌లో 456కి దొరుకుతుంది. హెరిటేజ్‌లో లీటర్ ఆవు నెయ్యి 608 రూపాయలకు దొరుకుతుంది. మరి మీరు అమ్మేది కల్తీనా' అంటూ బొత్స ప్రశ్నించారు. హెరిటేజ్ వెబ్‌సైట్‌ని ఎందుకు మర్చారో లోకేష్ చెప్పాలన్నారు. మొదట ఇందాపూర్‌ని మ్యాన్‌ఫాక్చర్ అని చెప్పారు. తర్వాత కో మ్యాన్‌ఫ్యాక్చర్ అని ఎందుకు మర్చారు అంటూ బొత్స నిలదీశారు. శాసన మండలిలో టీడీపీ ఎమ్మెల్సీకి బొత్స స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మండలిలో శాంతి భద్రతల అంశం చర్చలో సంబంధం లేని అంశాలను టీడీపీ ప్రస్తావించింది. 'వైఎస్సార్ తండ్రిని ఎవరు చంపారు. తన తండ్రిని చంపిన వారిపై వైఎస్సార్ కక్ష తీర్చుకుని ఉంటే ఈ రోజు ఇలా మాట్లాడి ఉండేవారా. సభకు సంబంధం లేని అంశాలను ప్రస్తావించడం సరికాదని బొత్స మండిపడ్డారు.

## కస్తూర్బా పాఠశాలల సమస్యలపై తక్షణ స్పందన

**అమరావతి:** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల సమస్యలపై మంత్రి వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని ధర్మాసనం పేర్కొంది. సుమోటో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ధర్మాసనం ముందు విచారణ సందర్భంగా మంత్రి లోకేష్ ఇటీవల చేసిన ప్రకటనలను కోర్టు ప్రస్తావించింది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ)లో పని చేస్తున్న టీచర్ల జీతాలను పెంచడం, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ప్రకటించడం సానుకూల చర్యగా అభివర్ణించింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ఇటీవల కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన విషయాన్ని కూడా ధర్మాసనం గుర్తు చేసింది. విద్యార్థుల భద్రత, సంక్షేమంపై మంత్రి చూపిన చొరవను కోర్టు అభినందించింది. అయితే మంత్రి ఆ స్థాయిలో పనిచేస్తుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల భద్రత, పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## పర్యాటకంగా విశాఖలో పలు అభివృద్ధి పనులు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖ నగరం కీర్తి కిరీటంగా నిలుస్తుందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల అభివృద్ధికి రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఎంవోయూ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు మంత్రి తెలిపారు. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో విశాఖను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ÷ఖ-ప్లేన్, క్రూజ్ సర్క్యూట్, హెలీ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి దుర్గేశ్ చెప్పారు. విశాఖను అడ్వెంచర్ , యాంకర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం దేవస్థానానికి రూ.54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ.28.87 కోట్లు మంజూరు చేసి పనులు వేగవంతం చేశామని వివరించారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, గోస్తనీ బ్యాక్ వాటర్స్‌లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడంతో మరింత ఊతం వచ్చిందని మంత్రి అన్నారు. క్యారవాన్ పాలసీలో భాగంగా అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్కుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. విశాఖలో 'హాప్-ఆన్, హాప్-ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు' సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ విధానంతో 490 హోమ్ స్టేలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. 'సీఆర్‌జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయన్నారు. 2019-24 కాలంలో కుదేలైన పర్యాటక రంగాన్ని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందని ఆయన వివరించారు. నూతన పర్యాటక పాలసీ 2024-29తో విస్తృతంగా పెట్టుబడులు వచ్చాయన్నారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దుర్గేశ్ స్పష్టం చేశారు.

## పోలవరం ప్రాంతంలో మరోమారు పులికలకలం

**రాజమండ్రి:** పోలవరం జిల్లాలో మరోసారి పులి సంచారం కలకలం రేపుతోంది. రంపచోడవరం మండలం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు గుర్తించారు. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇదే పులి సంచరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఈ పులిని అటవీ అధికారులు ఎంతో చాకచక్యంగా బంధించి విశాఖపట్నం జూకు తరలించారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత, ప్రత్యేక కమిటీ నిర్ణయం మేరకు పాపికొండలు అభయారణ్యంలో వదిలిపెట్టి.. ఆ వీడియోలను మీడియాకు విడుదల చేశారు. అయితే, ఇదే పులి గత రెండు రోజులుగా మారేడుమిల్లి మండలం అటవీ ప్రాంతంలో కనిపించింది. కాకవాడ, దారగూడెం, నూరుపూడి, సీమగండి, రామన్నవలస, తుర్రూరు, దేవరపల్లి, సున్నంపాడు గ్రామాల సరిహద్దుల్లో సంచరించినట్లు సమాచారం

